**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : ఆగస్టు 18, 2017.**

**ప్రచురణార్థం/ప్రసారార్థం :**

## ప్రత్యేకహోదాపై టిడిపి, బిజెపి మోసం బట్టబయలు

ప్రత్యేకహోదాపై బిజెపి, తెలుగుదేశం పార్టీలు రాష్ట్ర ప్రజలను మోసం చేశాయని మరోసారి స్పష్టమైంది. దేశమంతటికీ జిఎస్టీ అమలులోకి వస్తున్నందున ఆ రాష్ట్రాల పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు ఉండవు కనుక ప్రత్యేకహోదాకు ప్రాధాన్యత లేదని మంత్రులు, నాయకులు ప్రజలను మభ్యపుచ్చారు. ఆగస్టు 16న కేంద్ర క్యాబినెట్ ప్రత్యేకహోదాగల రాష్ట్రాల్లోని పరిశ్రమలకు పన్ను రాయితీ చెల్లించాలని నిర్ణయించడంతో ప్రత్యేకహోదా ఎగ్గొట్టడానికి టిడిపి, బిజెపి నాయకులు అవాస్తవాలు చెప్పారని తేటతెల్లమవుతోంది.

గతంలో ప్రత్యేకహోదా కలిగి వున్న జమ్మూకాశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, సిక్కింతో సహా ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 4,284 పరిశ్రమలకు 2017 జూలై 1 నుండి 2027 మార్చి 31 వరకు జిఎస్టీలో భాగంగా చెల్లించవలసిన సిజిఎస్టీ, ఐజిఎస్టీ మొత్తాలను కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ నుండి నిధులు మంజూరు చేస్తూ క్యాబినెట్ బుధవారంనాడు నిర్ణయించింది. రాష్ట్రంలో ప్రత్యేకహోదా కోసం జరుగుతున్న ఉద్యమాలపై చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు చెబుతూ వస్తున్నవన్నీ అవాస్తవాలేనని, రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తే పదేళ్ళపాటు రాయితీలు వచ్చేవని కేంద్ర క్యాబినెట్ నిర్ణయంతో మరోసారి స్పష్టమైంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకహోదాను కోరాలి. లేనియెడల ప్రభుత్వంలోని పెద్దలు తమ అధికారంకోసం ప్రజల ప్రయోజనాల్ని ఫణంగా పెట్టారని భావించాల్సి వుంటుంది. ఇప్పటికైనా తెలుగుదేశం కళ్ళుతెరిచి ప్రత్యేకహోదా కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి